## క్లుప్తంగా

### నేడు కాటికాపరి విగ్రహావిష్కరణ

**కడియం:** మండలంలోని మాధవరాయుడు పాలెం శ్మశానవాటికలో తన స్వీయ నిధులతో నిర్మించిన కాటికాపరి విగ్రహాన్ని గురువారం ప్రారంభిస్తున్నట్లు ఆ గ్రామ సర్పంచ్ అన్నందేవుల చంటి తెలిపారు. ప్రముఖ రైతు అన్నందేవుల ధర్మారావు జ్ఞాపకార్థం దీనిని నిర్మించినట్లు తెలిపారు. అలాగే శ్మశానంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టామని ఆయన వివరించారు.

### నేటి నుంచి శనివారం వరకు విద్యుత్ అంతరాయం

**సీతానగరం:** మండలంలోని పలు గ్రామాలకు గురువారం నుంచి శనివారం వరకు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని రాజమహేంద్రవరం రూరల్ ఏపీఈపీడీసీఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ జేపీబీ నటరాజన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ సరఫరాలో అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందన్నారు. సీతానగరం వెలమపేట, సింగవరం పంచాయతీ పరిధిలోని నాగరత్నం కాలనీ, చినకొండేపూడి మెయిన్ రోడ్డు, శ్రీరామనగర్‌లోని గృహ, వాణిజ్య వినియోగదారులకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని, వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

### సబ్‌స్టేషన్ నిర్మాణానికి స్థల పరిశీలన

వీరవరంలో సబ్‌స్టేషన్ నిర్మాణానికి స్థలం పరిశీలిస్తున్న ఎంపీపీ సత్యప్రసాద్ తదితరులు

**కడియం:** మండలంలోని వీరవరంలో విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణానికి అధికారులు ప్రజాప్రతినిధులు బుధవారం స్థలాన్ని పరిశీలించారు. ఎంపీపీ వెలుగుబంటి సత్యప్రసాద్, స్థానిక నాయకులు ఆదిమూలం సాయిబాబా, బత్తుల రాము, తహసీల్దార్ సునీల్‌కుమార్, ఏఈ రామారెడ్డి గ్రామంలోని పలు ప్రదేశాలను పరిశీలించారు. ఎంపీపీ మాట్లాడుతూ కడియంలో విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణం పూర్తయిందన్నారు. వీరవరంలో కూడా సబ్‌స్టేషన్ నిర్మాణానికి ప్రతిపాదనలు ఉన్నాయన్నారు. స్థల సేకరణ పూర్తయితే నిర్మాణ పనులు ప్రారంభమవుతాయన్నారు.

### బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

**సీతానగరం:** మండలంలోని సింగవరం అంబేడ్కర్ నగర్‌కు చెందిన పెదపాటి కాంతమ్మ గత నెల 22న మృతి చెందిన విషయం విదితమే. ఆమె కుటుంబ సభ్యులకు బుధవారం సీపీఐ ఎంఎం రాష్ట్ర కార్యదర్శి పలివెల వీరబాబు రూ.15 వేల ఆర్థిక సాయం అందించారు. మట్టి ఖర్చులకు రూ.5 వేలు, దినకర్మ ఖర్చులకు రూ.10 వేలు బాధిత కుటుంబ సభ్యులకు సీపీఐ ఎంఎల్ రాష్ట్ర కార్యదర్శి వీరబాబు అందించారు. పార్టీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# వేడుకగా లక్ష్మీనరసింహుని శ్రీపుష్పయాగం

కోరుకొండ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో హుండీల ఆదాయాన్ని లెక్కిస్తున్న అన్నవరం అధికారులు

స్వామివారి కల్యాణ మండపంలో శ్రీపుష్పయాగాన్ని నిర్వహిస్తున్న పండితులు, అర్చక స్వాములు

**కోరుకొండ:** గ్రామంలో వెలసిన లక్ష్మీనరసింహస్వామి వార్షిక కల్యాణోత్సవాలు బుధవారంతో ముగిశాయి. సాయంత్రం స్వామి వారి దేవస్థానంలోని కల్యాణ మండపంలో శ్రీపుష్పయాగం వేడుకగా జరిగింది. తొలుత స్వామివారిని ఆస్థానపరచి విష్వక్సేనారాధన సాయంత్రం పుణ్యాహవాచనం జరిపి, స్వామి వారి ద్వాదశప్రదక్షిణలు, నివేదనలతో వివిధ రకాల ప్రసాదాలు, పండ్లు, పుష్పాలతో జరిగిన అలంకరణ చూపరులను మంత్రముగ్ధులను చేసింది. శ్రీపుష్పయాగంతో దేవస్థానంలో సందడి నెలకొంది. స్వామివారి వార్షిక కల్యాణోత్సవాలకు రూ.21,20,652లు మాత్రమే ఆదాయం వచ్చింది. ఇది గతేడాది కంటే తక్కువే. గతేడాది రూ.22,97,845 వచ్చింది. ఇదిలా ఉండగా ఈ సంవత్సరం హుండీల లెక్కింపు ద్వారా ఆదాయం పెరిగింది. హుండీల ద్వారా రూ.11,61,702, దర్శనం టిక్కెట్ల ద్వారా రూ.1,66,030, లడ్డూ అమ్మకంతో రూ.3,17,200, కొబ్బరి చిప్పలకు వేలంతో రూ.1,95,000, తలనీలాల వేలం ద్వారా రూ.1,89,720 వచ్చింది. వీటితో పాటు కల్యాణం టికెట్లు, తీర్థం పాటలు, చెప్పుల స్టాండు వేలం నగదులో మొత్తం రూ.21,20,652 ఆదాయం వచ్చింది. కార్యక్రమంలో దేవస్థానం అనువంశిక ధర్మకర్త ఎస్‌పీ రంగరాజు బట్టర్, అన్నవరం దేవస్థానం సూపరింటెండెంట్ తాడి గుర్రాజు, ఏఈఓ అనకాపల్లి ప్రసాద్, పెద్దింటి, పరాశర, పెదపాటి వంశీకులైన అర్చకస్వాములు, బీజేపీ నాయకులు నీరుకొండ వీరన్నచౌదరి, కోరుకొండ సర్పంచ్ కర్రి లక్ష్మీసరోజ, పోలీసు అధికారులు చెంచురెడ్డి, మూర్తి, శ్రీనివాసు పాల్గొన్నారు.

## కలవచర్లలో బాలుడి కిడ్నాప్ కలకలం

కిరాణా దుకాణం వద్ద బాలుడితో మంతనాలు చేస్తున్న ఆగంతకులు

బాలుడిని నోరునొక్కి బలవంతంగా బైకుపై తీసుకువెళ్తున్న ఆగంతకులు

**రాజానగరం:** మండలంలోని కలవచర్లలో తొమ్మిదేళ్ల బాలుడిని అదే గ్రామానికి చెందిన ముగ్గురు యువకులు కిడ్నాప్ చేయడం కలకలం రేపింది. ఒకరోజు ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఈ సంఘటనకు సంబంధించిన వివరాలిలా వున్నాయి. వ్యవసాయమే జీవనాధారంగా ఉన్న దుర్గా ఆదివిష్ణు తొమ్మిదేళ్ల కుమారుడు కౌశిక్ మంగళవారం సాయంత్రం ఆ గ్రామంలోని కిరాణా దుకాణానికి వెళ్లాడు. అదే సమయంలో బైకుపై వచ్చిన ముగ్గురు యువకులు కౌశిక్ నోరు నొక్కి బలవంతంగా బైకుపై కూర్చోబెట్టుకుని తీసుకుపోయారు. అయితే ఇదంతా సీసీ కెమెరాల్లో రికార్డు అయిందని తెలుసుకున్న ఆ ఆగంతకులు కొద్దిసేపటికే కౌశిక్‌ని వెనక్కి తీసుకువచ్చి, వదిలి వెళ్లిపోతుండగా అప్పటికే కొడుకు కోసం గాలిస్తున్న ఆదివిష్ణు వారిని పట్టుకుని రాజానగరం పోలీసులకు అప్పగించాడు. కాగా ఈ విషయమై బుధవారం రాజానగరం పోలీసులను వివరణ కోరగా అది కిడ్నాప్ కాదని, ఆ ముగ్గురు యువకులు ప్రాంక్ వీడియో చేయడానికి అలా చేశారని అన్నారు.

**పథకం ప్రకారమే చేశారు**

తన కుమారుడు కౌశిక్‌ని పథకం ప్రకారమే కిడ్నాప్ చేయాలనుకున్నారని, ఇది ప్రాంక్ వీడియో అని తేలిగ్గా తీసుకోవడం తగదని కౌశిక్ తండ్రి దుర్గా ఆదివిష్ణు బుధవారం ఇక్కడ మీడియాతో అన్నాడు. చెడు వ్యవసనాలకు అలవాటు పడిన కొంతమంది యువకులు కష్టపడకుండా సంపాదించాలనే దుర్బుద్ధితో ఇటువంటి పనులకు పాల్పడుతున్నారని, ఇది కూడా అటువంటిదేనన్నారు. ఈ కేసును తేలిగ్గా తీసుకోకుండా, మరోసారి ఈ విధమైన చర్య మరెక్కడా జరగకుండా నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులకు విజ్ఞప్తి చేశాడు.

## మహాపుష్కరాల కోసం అధికారులు సన్నద్ధం కావాలి

**రాజమహేంద్రవరం రూరల్:** 2027 గోదావరి మహాపుష్కరాలు విజయవంతంగా నిర్వహించేందుకు మండల, గ్రామస్థాయి అధికారులందరూ సన్నద్ధం కావాలని రూరల్ ఎంపీడీవో ఆర్మ్‌స్ట్రాంగ్ అన్నారు. హుకుంపేట మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో బుధవారం సాయంత్రం తహసీల్దార్ శ్రీనివాస్, ఇన్స్పెక్టర్ గణేష్, ఎంఈవోలు తులసీదాస్, చందుకుమార్‌లతో కలిసి ఆయన మహాపుష్కరాలు సన్నాహక సమావేశం నిర్వహించారు. ఎంపీడీవో ఆర్మ్‌స్ట్రాంగ్, తహసీల్దార్ శ్రీనివాస్ మాట్లాడుతూ పుష్కరాల విధులు నిర్వహించేందుకు వచ్చే సిబ్బందికి పాఠశాలలను ఉపయోగిస్తామన్నారు. కావున పాఠశాలల ప్రధానోపాధ్యాయులందరూ ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. మండలంలో ధవళేశ్వరం, కాతేరు, వెంకటనగరం,

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో ఆర్మ్‌స్ట్రాంగ్

తొర్రేడు ఘాట్‌లలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై సమీక్షించారు. ధవళేశ్వరం ఇన్స్పెక్టర్ గణేష, ఎంఈవోలు, ఇతరశాఖల అధికారులు మాట్లాడారు. సమావేశంలో పంచాయతీ కార్యదర్శులు, వీఆర్‌వోలు,పాఠశాలల హెచ్‌ఎంలు పాల్గొన్నారు.

## విద్యుత్‌షాక్‌కు గురైన విద్యార్థులను ప్రభుత్వం పట్టించుకోదా!

**అల్కాట్‌తోట (రాజమహేంద్రవరం రూరల్):** రెండు రోజుల క్రితం స్థానిక ట్రైనింగ్ కళాశాల ఆవరణలో ఉన్న పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్న ఇద్దరు విద్యార్థులు విద్యుత్‌షాక్‌కు గురైతే వారిని ప్రభుత్వం పట్టించుకోదా అని రాజమహేంద్రవరం మాజీ ఎంపీ, వైఎస్సార్ సీపీ జాతీయ అధికార ప్రతినిధి మార్గాని భరత్‌రామ్ మండిపడ్డారు. బుధవారం ఆయన సుర్రక్ష హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న 15వ డివిజన్‌కు చెందిన ఎన్.రమేష్‌ను, కొంతమూరు కేశవ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న 27వ డివిజన్‌కు చెందిన ఉజ్వల ఈశ్వరసాయిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మార్గాని భరత్ మాట్లాడుతూ స్కూల్ జరుగుతున్న సమయంలో ఇద్దరు విద్యార్థులు మామిడి కాయలు కోయడానికి బయటకు వచ్చి అధ్యాపకులు తిడతారని గోడ దూకే క్రమంలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ షాక్‌కు గురై తీవ్ర గాయాలతో చికిత్స పొందుతున్నారన్నారు. విద్యా శాఖ అధికారులు వచ్చి తలో రూ.పదివేలు వైద్య ఖర్చులకు ఇచ్చి వెళ్లిపోయారని బాధిత తల్లిదండ్రులు వాపోతున్నారన్నారు. వారు తీవ్రగాయాలతో బాధపడుతున్నారన్నారు. జిల్లా విద్యాశాఖాధికారితో మాట్లాడి విద్యార్థులకు ప్రభుత్వం తరపున వైద్య సహాయం అందించాలని లేకపోతే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఇటువంటి సంఘటనలు జరిగితే సీఎం చంద్రబాబు అధికారులదే బాధ్యత అని తప్పించుకుంటున్నారన్నారు. అసలు చంద్రబాబు ప్రభుత్వం ఏమి చేస్తుందని, బాధితుల కష్టాలు పట్టవా, కనీసం పట్టించుకోరా అని భరత్ రామ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులకు ప్రభుత్వం పూర్తి స్థాయిలో వైద్యసేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. పీత రామకృష్ణ, వంగల మహాలక్ష్మి, దుర్గారావు, మునీశ్వరరావు, రేగుళ్ల శ్రీధర్ ఆయన వెంట ఉన్నారు.

ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థిని పరామర్శిస్తున్న మాజీ ఎంపీ మార్గాని భరత్‌రామ్

## మానవుల ఉద్ధరణకే 'రఘువంశం' రచన

**అల్కాట్‌తోట (రాజమహేంద్రవరం రూరల్):** మానవులను ఉద్ధరించడానికి కాళిదాసు మహాకవి, 'రఘు వంశం' కావ్యం రాశాడని కైకరం వాస్తవ్యుడు, హైదరాబాద్ ఇన్ఫోసిస్ ఉద్యోగి జటావల్లభుల జగన్నాయకులు అన్నారు. సూర్యవంశ గొప్పతనాన్ని ఆవిష్కరణ చేశాడని అన్నారు. స్థానిక మెయిన్ రోడ్డులోని వేంకటేశ్వర ఫైనాన్స్ ప్రాంగణంలోని శివరామకృష్ణ మారుతి స్వరూప సమర్థ సద్గురు సాయినాథ షిరిడి సాయి మందిర చతుర్దశ (14వ) వార్షికోత్సవాలు అద్దంకి వేంకట ప్రభాకర శ్రీరామచంద్రరావు నిర్వహణలో వేంకటేశ్వర ఫైనాన్స్ అధినేత రావిపాటి మదన గోపాలస్వామి జరిపిస్తున్నారు. త్రిదిన ఉత్సవాలు ఘనంగా ప్రారంభమైన నేపథ్యంలో తొలిరోజు మహాకవి కాళిదాసు కృత 'రఘువంశం' గురించి జగన్నాయకులు ప్రవచనం చేశారు. తమ తాతగారు జటావల్లభుల జగన్నాథం బోధించిన అంశాలను చెబుతున్నానని జగన్నాయకులు వివరిస్తూ, రఘువంశ రాజులు పుట్టుకతో పరిశుద్ధులని తెలిపారు. దిలీప మహారాజు దగ్గర నుంచి కాళిదాసు రాశాడని ఆయన తెలిపారు. ధర్మ సూత్రాలను శ్లోకాల రూపంలో కాళిదాసు వివరించాడని, ఈ కావ్యానికి మల్లినాథ సూరి వ్యాఖ్యానం రాశారని తెలిపారు. అనంతరం శాస్త్రీయ సంగీత గాత్రకచేరి జరిగింది. మేడూరి సుబ్బలక్ష్మి గాత్రంతో అలరించగా, కూరెళ్ళ కార్తికేయ మృదంగంపై పురాణం గణపతి వయొలిన్‌పై సహకరించి రక్తికట్టించారు. ఉత్సవాల్లో భాగంగా తొలిరోజు ఉదయం నుంచి మైలవరపు నారాయణ బ్రహ్మత్వంలో, దెందులూరి శ్యామ్‌కుమార్ అర్చకత్వంలో పూజా కార్యక్రమాలు జరిగాయి. ఉదయం శ్రీమాధురి నాదస్వర బృందంతో మంగళ వాయిద్యాలు, అనంతరం విశేష అభిషేకాలు, ప్రసాద వితరణ, మధ్యాహ్నం వాకచర్ల భద్రమ్మ బృందం శ్రీహరే శ్రీనివాస భజన మండలి వారితో హనుమాన్ చాలీసా పారాయణ, అలాగే రాత్రి 9 గంటలకు సాయి మహాహారతి, ప్రసాద వితరణ జరిగాయి.

ప్రవచనం చెబుతున్న జగన్నాయకులు

### న్యాయవాదులు రక్షణ చట్టాన్ని అమలు చేయాలి

**అల్కాట్‌తోట (రాజమహేంద్రవరం రూరల్):** కేంద్ర ప్రభుత్వం తక్షణం న్యాయవాదుల రక్షణ చట్టాన్ని అమలు చేయాలని అడ్వకేట్ వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్నాలకోట వెంకటేశ్వరరావు కోరారు. గుంటూరులో సీనియర్ న్యాయవాదిపై జరిగిన దాడిని ఖండిస్తూ బుధవారం పలువురు న్యాయవాదులు ఆవేదన వ్యక్తం చేశారు. రాజమహేంద్రవరం బార్ అసోసియేషన్ సమీపాన జరిగిన సమావేశంలో అడ్వకేట్ వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్నాలకోట వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఇటీవల కాలంలో న్యాయవాదులపై దాడులు ఎక్కువయ్యాయని, ఇప్పటికై నా కేంద్రం స్పందించి అడ్వకేట్స్ ప్రొటెక్షన్ యాక్ట్‌ను తీసుకురావాలన్నారు. గుంటూరులో న్యాయవాదిపై దాడికి పాల్పన వారిని తక్షణం కఠినంగా శిక్షించాలని అన్నారు. సమావేశంలో న్యాయవాదులు కె.వీర వెంకటసత్యనారాయణ, పీఎల్ నాగేశ్వరరావు, నక్కాని శ్రీహరి, ఎన్ఎస్‌వీ ప్రసాద్, గున్న సత్యనారాయణ, శకుంతల, పీవీకేడీ నాగేశ్వరి, నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

### జెడ్పీ హైస్కూల్‌కు స్టీలు కంచాల అందజేత

జెడ్పీ హైస్కూల్‌కు స్టీలు కంచాలు ఇస్తున్న బీవీపీ సభ్యులు

**రాజమహేంద్రవరం రూరల్:** విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని భారత్ వికాస పరిషత్(బీవీపీ) టంగుటూరి ప్రకాశం శాఖ ప్రతినిధులు ఎస్.గణేష్, యుఆర్‌కె రాజు, కె.శ్రీనివాసరావు పేర్కొన్నారు. హుకుంపేటలోని బొప్పన సావిత్రమ్మ జెడ్పీ పాఠశాలలోని విద్యార్థులకు 100 స్టీల్ కంచాలను బీవీపీ ఆధ్వర్యంలో అందజేశారు. వారు మాట్లాడుతూ విద్యార్థుల సౌకర్యార్థం తమ వంతు బాధ్యతగా భారత్ వికాస్ పరిషత్ ఆయా పాఠశాలల్లో సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మూర్తి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### అంకారావు సేవలు అభినందనీయం

ఎస్సై అంకారావును అభినందిస్తున్న బొమ్మూరు సీఐ కాశీవిశ్వనాథ్

**రాజమహేంద్రవరం రూరల్:** బొమ్మూరు పోలీస్‌స్టేషన్ ఎస్సై ఆర్.అంకారావు సేవలు అభినందనీయమని ఇన్స్పెక్టర్ కాశీవిశ్వనాథ్ అన్నారు. బుధవారం సాయంత్రం బొమ్మూరు పోలీస్‌స్టేషన్ ఆవరణలో కోరుకొండ ఎస్సైగా బదిలీపై వెళుతున్న అంకారావును ఇన్స్పెక్టర్, ఎస్సైలు సీహెచ్ రమేష్, కె.రమేష్, సిబ్బంది ఘనంగా సత్కరించారు. ఇన్స్పెక్టర్ కాశీవిశ్వనాథ్ మాట్లాడుతూ బొమ్మూరు పోలీస్‌స్టేషన్‌లో అంకారావు ఎస్సైగా రెండేళ్ల పాటు విశిష్టసేవలు అందించారన్నారు.

### సైబర్ నేరాలపై అవగాహన

**అల్కాట్‌తోట (రాజమహేంద్రవరం రూరల్):** రాజమహేంద్రవరంలోని రాజమహేంద్రి మహిళా డిగ్రీ కళాశాలలోని విద్యార్థినులకు బుధవారం జిల్లా ఎస్పీ నరసింహకిషోర్ ఆదేశాల మేరకు జిల్లా సైబర్‌ల్యాబ్ పోలీసులు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ అవగాహన సదస్సులో సైబర్ ల్యాబ్ పోలీసులు మాట్లాడుతూ సైబర్ నేరాలపై విద్యార్థినులు పూర్తి అవగాహన కలిగి ఉండి, తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సైబర్ నేరాలు రోజురోజుకూ పెరిగిపోతున్నాయని, తక్కువ ఇన్వెస్ట్‌మెంట్‌తో ఎక్కువ డబ్బులు వస్తాయని, సులువుగా డబ్బులు సంపాదించాలని అత్యాశకు పోయి, సైబర్ నేరగాళ్ల వలలో చిక్కుకుని డబ్బులు పోగొట్టుకుంటున్నారన్నారు. వాట్సాప్, ఫేస్‌బుక్, ఇన్ స్టాగామ్‌లో అపరిచితులతో చాటింగ్ చేయవద్దని, ఇతర యాప్‌లు, లింకులు, ఈ మెయిల్స్‌తో హ్యాకర్లు మోసాలకు పాల్పడుతున్నారన్నారు. అనవసర లింక్‌లను, అప్లికేషన్లను క్లిక్ చేయడంతో కలిగే అనర్థాల గురించి వివరించారు. సైబర్ నేరాలకు గురైనప్పుడు వెంటనే 1930 టోల్‌ఫ్రీ నంబర్‌కు డయల్ చేయాలని తెలిపారు.


## సాక్షి క్లాసిఫైడ్స్

**Services**

**BUSINESS OFFER**

■ ITR/ Salary Slip లేకుండా 48 గంటల్లో హోమ్‌లోన్ పొందడం కష్టం కాదు. Home First మీకు సహాయం చేయడానికి, సలహాలకి కాల్ చేయండి. 7406393937. [IA-555]

**GOLD FINANCE**

■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధరప్రకారం కొనబడును. (స్పాట్‌క్యాష్)100%జెన్యూన్ ✆8142292071 [B-528]

**Wanted**

■ హరేకృష్ణ హోంకేర్‌లో వృద్ధులను పేషెంట్లను చంటి పిల్లలను చూసుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం, జీతం: 17K. Ph: 9640648899, 9848999184. [SCA26011930]

■ కన్సల్టెన్సీ కాదు. VIP ఇంట్లో పెద్దవాళ్ళని చూసుకోవడానికి స్త్రీలు/పురుషులు ఆయా, నర్సులు, వంటవారు, RMP & డాక్టర్స్ కావలెను. జీ:15వేలు-40 వేలు, ఫ్రీరూం + భోజనం. Hyd. 9014885406. [HA-1133]

■ డ్వాక్రా మహిళలకు, నిరుద్యోగులకు ఇంట్లో ఉంటూ పెట్టుబడి మీరే పెట్టుకొని కొవ్వొత్తులు, పెన్సిల్స్ తయారుచేసి మాకు ఇవ్వండి వీక్లీ పేమెంట్ 9640729906. [SCA26011955]

■ షిరిడీసాయి వృద్ధుల ఆశ్రమము హైదరాబాద్‌లో లేడి కేర్ టేకర్స్, లేడి ఆఫీస్ అసిస్టెంట్స్, ఆయాలు, వార్డ్ బాయ్స్, భార్యాభర్తలు కావలెను.Ph:8985114453,9391036931 [HA-1134]

■ Wanted Male Counselors and Admission dept staff Qualification any degree, age limit: 25 to 45years having experience in Educational Organisations will be preferable. Salary Upto: 18000/- Working Location: Master Minds College Rajahmundry. Contact: 9248733370 [G-6527]

**గమనిక**

సాక్షి, తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.



## బ్యాంక్ ఆఫ్ బరోడా

Bank of Baroda

**ROSARB - రాజమండ్రి. 5వ అంతస్తు, 36-7-14, కొండూరి స్క్వేర్, ఇన్నీస్‌పేట, రాజమండ్రి-533102.**

**ఈ వేలం ద్వారా వాహనముల అమ్మకం** https://baanknet.com

ఈ దిగువ తెలిపిన ఋణగ్రహీత బకాయి చెల్లింపు నందు విఫలమగుటచే బ్యాంక్ వారు ఋణగ్రహీత మరియు హామీదారులచే అమలు చేయబడిన తనఖా ఒప్పందము క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకుంటూ వారి వద్ద తనఖా ఉంచిన దిగువ తెలిపిన వాహనమును తిరిగి స్వాధీనత/జప్తు చేసికొని "ఎక్కడ ఎలా ఉందో అలాగే" & "ఏది ఉందో అది ఉలాగే" అను ప్రాతిపదికన వేలం ద్వారా విక్రయం జరుపుచున్నారు. మరియు వేలం నోటీసు నందు సవివరముగా చెప్పిన నియమములు & నిబంధనలకు లోబడి మాత్రమే అమ్మకం జరుపబడును.

| వ. నెం. | ఋణగ్రహీత / హామీదారు పేరు & చిరునామా | హైపోథికేటెడ్ చరాస్తులు / మెషినరీ తయారీ - మోడల్ మొ॥లగు యొక్క నిల్వలు వివరములు | బకాయి మొత్తం |
|---|---|---|---|
| 1 | శ్రీ నందికొల్ల శ్రీనివాసరావు, #డి.నెం.5-26, అంబేద్కర్ స్ట్రీట్, రామచంద్రాపురం, సీతానగరం, తూర్పు గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్-533287. | వాహనం నెం. : AP 39 UQ 3969<br>తయారీ సం॥ : 03-2023<br>తయారీ : Ashok Leyland Ltd<br>మోడల్ : CA1615/47 FBL<br>కలర్ : NP Brown | రూ.24,28,417.55 తేదీ.07-09-2025 నుండి ఒప్పంద రేటు ప్రకారం తదుపరి పడ్డీ ప్లస్ లీగల్ మరియు ఇతర ఛార్జీలు మొదలైనవి |
| | రిజర్వుధర: రూ.11,70,000/- (అక్షరాల పదకొండు లక్షల డెబ్భై వేల రూపాయలు మాత్రమే) + వర్తించే GST<br>ధరావత్తు: రూ.1,17,000/- (అక్షరాల ఒక లక్ష పదిహేడు వేల రూపాయలు మాత్రమే) | | |
| 2 | శ్రీమతి షేక్ గౌసియా బేగం, భర్త: లాల్ భాష, 6-129, కొరేరు, గంగాలమ్మ గుడి దగ్గర, తూర్పు గోదావరి జిల్లా-533293. | వాహనం నెం. : AP39VA2339<br>తయారీ సం॥ : 2023<br>తయారీ : Mahindra & Mahindra Ltd<br>మోడల్ : BLAZO35HLBS6P61CB<br>కలర్ : ARTIC WHITE | రూ.43,17,204/- + తేదీ.14-12-2025 నుండి ఒప్పంద రేటు ప్రకారం తదుపరి పడ్డీ ప్లస్ లీగల్ మరియు ఇతర ఛార్జీలు మొదలైనవి |
| | రిజర్వుధర: రూ.21,60,000/- (అక్షరాల ఇరవై ఒక్క లక్షల అరవై వేల రూపాయలు మాత్రమే) + వర్తించే GST<br>ధరావత్తు: రూ.2,16,000/- (అక్షరాల రెండు లక్షల పదహారు వేల రూపాయలు మాత్రమే) | | |
| 3 | శ్రీ జానుపు అరుణ్‌కుమార్, #3-33/1b, అంబేద్కర్ స్ట్రీట్ దగ్గర, రాజానగరం, తూర్పు గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్-533294. | వాహనం నెం. : AP39UP9889<br>తయారీ సం॥ : 2023<br>తయారీ : EICHER(VE COMMERCIAL VEHICLES LTD)<br>మోడల్ : EICHER PRO 3015XP J HSD BS6<br>కలర్ : NEW GOLDEN BROWN | రూ.22,07,926.50 పై + తేదీ.08-08-2024 నుండి ఒప్పంద రేటు ప్రకారం తదుపరి పడ్డీ ప్లస్ లీగల్ మరియు ఇతర ఛార్జీలు మొదలైనవి |
| | రిజర్వుధర: రూ.14,85,000/- (అక్షరాల పద్నాలుగు లక్షల ఎనభై ఐదు వేల రూపాయలు మాత్రమే) + వర్తించే GST<br>ధరావత్తు: రూ.1,49,000/- (అక్షరాల ఒక లక్ష నలభై తొమ్మిది వేల రూపాయలు మాత్రమే) | | |

**వేలం యొక్క తేది: 24.03.2026, సమయం: మ॥ 02.00 గం॥ల నుండి సా. 6.00 గం.ల వరకు.**
**బిడ్ పెంపుదల మొత్తం: రూ.10,000/-**

**వేలం తేది: 24.03.2026, సమయం: మ॥ 02.00 గం॥ల నుండి సా. 6.00 గం.ల వరకు.** (ప్రతి 10 నిలకు అపరిమిత పొడిగింపుతో). బిడ్ పెంపుదల మొత్తం: రూ.10,000/- ఆసక్తి గల కొనుగోలుదారులు / బిడ్డర్లు ఈ తనఖా ఉంచిన చరాస్తులను తేది: 21.03.2026 న (ఈ తేదీ లోపు) ఉదయం గం. 10.30 ల నుండి సాయంత్రం గం. 4.00 ల వరకు తనిఖీ చేసుకొనవచ్చును. పూర్తి వివరముల వేలం నోటీసు & బిడ్డరు దరఖాస్తు https://baanknet.com నందు అప్లోడ్ చేయబడినది. ఇతర ఏమైనా సమాచారము కొరకు బ్రాంచ్ సెల్: 7569961199 నందు సంప్రదించగలరు. ఇ-మెయిల్ ఐడి: support.BAANKNET@psballiance.com. వాహనం రిజిస్ట్రేషన్ (FRC) బాధ్యత విజయవంతమైన బిడ్డరేది మాత్రమే మరియు రిజిస్ట్రేషన్ పేరు మారిన తదుపరి మాత్రమే వాహనం ఇవ్వబడును. గమనిక: గోడౌన్ అద్దెను విజయవంతమైన బిడ్డరు చెల్లించవలెను.

తేది: 04-03-2026, ప్రదేశము: రాజమండ్రి — సం/-అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ బరోడా

అమృతమూర్తికి అశ్రునివాళి
మంచి మనిషి. నిస్వార్థపరులు. అందరినీ చిరునవ్వుతో పలుకరించే వ్యక్తి. ప్రేమ, ఆప్యాయతలకు మారుపేరుగా నిలిచి, మా ఉన్నతికి అహర్నిశలు శ్రమించి, అందరి హృదయాలలో సుస్థిరస్థానం సంపాదించిన
కీ॥శే॥ శ్రీ కరుటూరి కృష్ణమూర్తి గారు
అకాల మరణానికి చింతిస్తూ...
వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ...
కీ॥శే॥ శ్రీ కరుటూరి కృష్ణమూర్తి గారు
Ex. ఛైర్మన్: శ్రీ ఉమా కమండలేశ్వర కోఆపరేటివ్ రూరల్ బ్యాంక్, ర్యాలి
తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, అంకంపాలెం
జననం: 21-10-1938 మరణం: 22-02-2026
భార్య: శ్రీమతి సుబ్బలక్ష్మి
కుమారులు - కోడళ్ళు: కరుటూరి నరసింహారావు - శ్రీమతి విశ్వేశ్వరి
సెంట్రల్ డెల్టా ప్రాజెక్ట్ కమిటీ ఉపాధ్యక్షులు, మాజీ సర్పంచి, అంకంపాలెం
ఉప సర్పంచ్, అంకంపాలెం
మాజీ ఛైర్మన్: శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానం, వాడపల్లి
కరుటూరి వెంకటేశ్వర చౌదరి - శ్రీమతి కళ్యాణి
కరుటూరి సత్యనారాయణ చౌదరి - శ్రీమతి శైలజ
మనుమలు: కె.బాల సాయికృష్ణ, కె. జస్వంత్ శేషసాయి మనుమరాలు: కె.సాయిశ్రీ చందన
పెద్దకార్యం: 05-03-2026